**వర్కు షాపు వివరణ**

**"సముద్రరక్షిత ప్రాంతాల అమలువలన భారతదేశములో సామాజిక పరిమాణాలు:**

**మత్స్యకార సమాజం లబ్ధిపొందుతుందా?"**

**21-22 తేదీలు 2009, జనవరి**

**ఇమేజి ఆడిటోరియం**

**చెన్నై**

వృత్తిపర సన్నకారు మత్స్యకార సంస్థల ప్రతినిధులు, వారిని బలపరచు సంస్థల ప్రతినిధులు, పర్యావరణ గ్రూపు ప్రతినిధులు, శాస్త్రజ్ఞుల ప్రతినిధులు అయిన మేము, 2009 జనవరి 21-22 తేదీలలో చెన్నైలో "సముద్రరక్షిత ప్రాంతాల అమలు వలన భారతదేశములో సామాజిక పరిమాణాలు: మత్స్యకార సమాజం లబ్ధిపొందుతుందా?" అనే విషయము పై జరుపబడిన వర్కుషాపులో తీరప్రాంత, సముద్రప్రాంత జలవనరుల రక్షణ, వినియోగము, నిర్వాహణ విషయాలను సమతుల్యతతో, సామాజికపరంగా తగురీతిలో నిర్వహించుటకు నిబద్ధులమైనాము.

మత్స్యపరిశ్రమ ఆవశ్యకత, దానిపై లక్షలాది మత్స్యకారులు ఆధారపడివుండుట, సముద్ర, తీరప్రాంతాల, పర్యావరణము అనేక జీవుల పునరుత్పత్తికి ఎంతో అనువైనదైనందున కోస్తా పరిరక్షణావశ్యకత గుర్తించబడినది.

సముద్రతీర రక్షిత ప్రాంతాల పరిసరాల విపరీత పర్యావరణమునకు కారణం చేపలపరిశ్రమకాదు. అదుపులేని యితర పారిశ్రామిక కార్యక్రమాలవలన ఏర్పడిన కాల్యుష్యము, అందు జీవుల నివాశ యోగ్యతను కోల్పోవుటకు ముఖ్య కారణము. మత్స్యకారులు, సదరు రక్షిత చర్యల అపవాదును తగని విధముగా భరించవలసివచ్చుచున్నది.

సముద్రము, తీరము వెంబడివున్న రక్షిత ప్రాంతాలలోను, చుట్టుప్రక్కల నివశించు మత్స్యకారుల జీవనాధార, ఉపాధి కల్పనలో, తీర-సముద్ర ప్రాంత జీవవనరుల రక్షణ, వినియోగము, నిర్వహణలతో ఒక సమైక్య విధానమవసరము.

**యిందుమూలముగా మేము సిఫార్సు చేయునదేమనగా :-**

**1. సముద్రపు, తీర రక్షిత ప్రాంతాల అమలులో, భాగస్వామ్య విధానాలు, పర్యావరణ, సామాజిక, న్యాయవిషయాలు, మానవ హక్కులకు సంబంధించిన ప్రాధమిక సూత్రాలను సమీకృతంచేయాలి.**

సముద్రపు-తీర రక్షిత ప్రాంతాల గుర్తింపు, ప్రణాళిక, హోదా, నిర్ణయము అమలు, సమీక్ష, ఎవాల్యూఏషనుకు సంబంధించి అన్ని స్థాయిలలో మత్స్యకారులకు క్రియాశీలక భాగస్వామ్యం వుండాలి. వివిధ దేశాలు అనుభవముతో సాధించిన సామాజిక, రక్షణోద్దేశ్యాలను, చట్టబద్ధంగా, న్యాయబద్దంగా ఆచరణయోగ్యంగా వుండేలా తయారుచేయాలి.

మత్స్యకారులను రక్షిత ప్రాంత సంబంధీకులుగా పరిగణించాలి. నిర్వహణ, రక్షణ విషయాలలో మత్స్యకారుల ప్రతిపాదనలను గుర్తించి, సమర్థించాలి. తీరప్రాంత, సముద్రపు వనరుల రక్షణ నిర్వహణలో విభిన్న పద్ధతులు, భాగస్వామ్య విధానాలు, వేర్వేరు ప్రాంతాలకు అన్వయించే విధంగా రూపొందించాలి.

సన్నకారు మత్స్యకార వేటలు, పద్ధతులకు సంబంధించిన హక్కులకు రక్షణ వుండాలి. వేట కార్యక్రమాలను అదుపుచేసే సంద్ధర్భాలలో, తగినంత నష్టపరిహారం సమకూర్చవలసివుంటుంది. బాధిత కుటుంబాలకు జీవనాధారాలు పెరగడానికి, ప్రత్యామ్నాయాలు సమకూర్చటానికి సిద్ధాంతపరమైన భాగస్వామ్య విధానాన్ని పొందుపరచాలి.

భాగస్వామ్య సూత్రాలు, పరిసరాల ధర్మము, సామాజిక నీతి, మానవహక్కులు మున్నగు విషయాలను దృష్టిలోవుంచుకుని యీప్రాంతపు మత్స్యకారులు ఎదుర్కొనే సమస్యలను తీర్చే ఉద్దేశ్యముతో ప్రస్తుతము అమలులోవున్న సముద్రపు, తీర రక్షత ప్రాంతాల చట్టమును సమీక్షించాలి.

సముద్ర, తీరపు రక్షిత ప్రాంతాలు కొత్తవి నెలకొల్పునపుడు, భాగస్వామ్య సూత్రాలతోపాటు పరిసరాల ధర్మము, సామాజిక నీతి, మానవ హక్కులను చేర్చుతూ, తేటతెల్లమైన రీతిలో వానికి హెూదా, సంరక్షణలు కల్పించవలసివుంది.

**2. చేపల పరిశ్రమకు సంబంధములేని వనరులనుండి తీరప్రాంత పర్యావరణం, సముద్ర పర్యావరణములకు వచ్చు విపత్తులు అరికట్టాలి.**

రక్షిత ప్రాంతములోను, బయటగల చేపల పరిశ్రమతో సంబంధములేని వనరులు అయిన పోర్టులు, ఓడ మార్గములు, పర్యాటక అభివృద్ధి మున్నగు కార్యక్రామాలవలన సంభవించే కాలుష్యము, సముద్రము, తీర నివాసప్రాంతాలు యోగ్యతా స్థాయి కోల్పోతున్నాయి. అట్టి చర్యల నివారణకు కఠిన చర్యలు అవసరము. ప్రస్తుతం అమలులోవున్న చట్టాలను ఖచ్చితముగా అమలుపరచవలసివుంది.

**3. అన్ని రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోను మెరైన్ ఫిష్షింగ్ రెగ్యులేషన్ చట్టాన్ని అమలుపరచాలి.**

ప్రాదేశిక జలాలలోని మెరైన్ ఫిష్షింగ్ రెగ్యులేషన్ చట్టాలను సమర్ధవంతంగా అమలుచేయాలి. ముఖ్యముగా యంత్రాలులేని నౌకలు వేటాడే ప్రాంతాలు, వలకన్నుల పరిమాణాన్ని క్రమబద్ధీకరించడం, విధ్వంసకర వేటపరికరాలు, వాని వాడుక క్రమబద్ధీకరించుట అనగా వేటలో ప్రేలుడు పదార్ధాలు వాడుట, సముద్రపు నీటి అడుగు భాగమున ట్రాలింగ్ చేయుట, రింగు వలలు వాడుటను క్రమ బద్ధీకరించుటద్వారా ప్రాదేశిక జలవనరులలోని చేపల రక్షణ, నిర్వహణ మెరుగు పరచుటకు చర్యలు చేపట్టాలి. చేపలపరిశ్రమ నిర్వాహణ సమర్ధవంతంగా పెంపొందించుటకు గాను నిర్వహణ పద్ధతులు పాటించాలి.

**4. ఇ.ఇ.జడ్.లోని జీవవనరుల రక్షణ, నిర్వహణను చట్టములో పొందుపరచాలి.**

భాగస్వామ్య పద్ధతిలో యావత్ భారత ఇ.ఇ.జడ్. లోని జలవనరుల సక్రమ రక్షణ, నిర్వహణ కొరకు విధానాలు అభివృద్ధి చేయాలి. యిందు భారత ఇ.ఇ.జడ్. యావత్తులోని మత్స్యపరిశ్రమనుకూడా చేర్చాలి. మెరైన్ ఫిష్షింగ్ రెగ్యులేషన్ చట్టముతో సహా మత్స్యపరిశ్రమ కొరకు ఒక పర్యావరణ కార్యశీలక ప్రణాళికను ఏర్పరచి, రక్షిత ప్రాంతాలు, మత్స్యవనరుల నిర్వహణకు, నిర్దేశికలను పెట్టుకుంటూ సమీక్షలు, సవరణలు చేస్తూ చట్టాన్ని బలోపేతముచేయుటకు పరిశీలనావకాశాలు వుండాలి.

### 5. తీరం, సముద్రపు జలవనరుల నిర్వహణ కొరకు సమీకృత మార్గాలు పాటింపు

జాతీయ స్థాయిలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ, పర్యావరణము, అటవీ మంత్రిత్వ శాఖలమధ్య మరియు రాష్ట్ర స్థాయిలో మత్స్యశాఖ, అటవీ శాఖల మధ్య సరియగు తోడ్పాటు, సమన్వయం పెంపొందాలి. సంబంధిత మంత్రిత్వ శాఖల తీరం, సముద్రంపైవున్న హక్కుల పరిధిలో మరియు పరిశోధనాకేంద్రాలు, స్వచ్ఛంధ సేవాసంస్థల మధ్య సత్‌సంబంధాలువుండేలా ఏర్పాటు చేయాలి.

సముద్రపు, తీర జీవవనరుల రక్షణ, వానిని వాడుకునుట, నిర్వహణల విషయాలలో, ఒక సమగ్ర భాగస్వామ్య వ్యవస్థ ద్వారా తీరపు, మత్స్యవనరులపై మత్స్యకార్లకు హక్కు, భద్రత కల్పించవలసిన అవసరం ఎంతైనా వుందని నొక్కి వక్కాణించుచున్నాము. అట్టి చర్య 1948 యు.డి.హెచ్.ఆర్., 1982 యు.ఎన్.సి.ఎల్.ఒ.ఎస్., 1995 సి.సి.ఆర్.ఎఫ్., 1992 సి.బి.డి., యు.ఎన్.డి.జి.ఎస్.లలో కల్పించబడ్డ అవకాసాల విషయములో భారత ప్రభుత్వపు నియమ నిబద్ధతల లో మార్పులేనివిగా వుండాలి.

<u>సంతక దారులు:</u>

**సంస్థలు**

1. నేషనల్ ఫిష్ వర్కర్స్ ఫోరం
2. మల్వాన్ తాలూక శ్రామిక్ మశ్చిమార్ సంఘ్, మహారాష్ట్ర
3. సుందర్బన్ ఫిషర్‌మెన్స్ జాయింటు యాక్షను కమిటీ, వెస్ట్ బెంగాల్.
4. రామ్‌నాడ్ డిస్ట్రిక్ట్ ఫిష్ వర్కర్స్ ట్రేడ్‌యూనియన్, తమిళనాడు.
5. వంగకాడల్ మీన్ తుళిలాల్ సంఘం, తమిళనాడు.
6. ఒరిస్సా ట్రెడిషనల్ ఫిష్‌వర్కర్స్ యూనియన్ (ఒ.టి.ఎఫ్. డబ్ల్యు. యు) ఒరిస్సా.
7. ఇంటర్‌నేషనల్ కలక్టివ్ ఇన్ సపోర్ట్ ఆఫ్ ఫిష్ వర్కుర్సు (ఐ.సి.ఎస్.ఎఫ్)
8. సౌత్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ఫిషర్‌మెన్ సొసైటీస్ (ఎస్.ఐ.ఎఫ్.ఎఫ్.ఎస్)
9. కల్పవృక్ష్
10. గ్రీన్‌పీస్ ఇండియా
11. దాన్ ఫౌండేషన్
12. దక్షిణ్ ఫౌండేషన్
13. యాక్షన్ ఫర్ ఫుడ్ ప్రొడక్షన్ (ఎ.ఎఫ్. పి.ఆర్.ఒ)
14. ఇంటిగ్రేటెడ్ కోస్టల్ మేనేజ్‌మెంటు (ఐ.సి.ఎమ్)
15. డబ్ల్యు. డబ్ల్యు. ఎఫ్ ఇండియా
16. ప్రాజక్టు స్వరాజ్య, ఒరిస్సా
17. ఎస్.ఇ.టి.యు. ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్, కచ్, గుజరాత్.
18 గ్రూప్‌ఫర్ నేచర్ ప్రజర్వేషన్ & ఎడ్యుకేషన్ (జి.ఎన్.ఎ.పి.ఇ), తమిళనాడు.
19. ప్రొటాషహాన్, కేరళ
20. డైరెక్ట్ ఇనిషేటివ్ ఫర్ సోషల్ & హెల్త్ యాక్షన్ (డి.ఐ.ఎస్.హెచ్.ఎ), వెస్ట్ బెంగాల్.

**వ్యక్తులు**

1. డాక్టర్ కార్తీక్ శంకర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & దక్షిణ్ ఫౌండేషన్, బెంగుళూరు.

2. డాక్టర్ బి.సి.చౌదరి, ప్రొఫెసర్, వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా, డెహరడన్.

3. డాక్టర్ ఆషాలత, సీనియర్ సైంటిస్ట్, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (సి.ఐ.ఎఫ్.టి), కొచ్చి

4. డాక్టర్ వి.సంపత్, ఎక్స్ ఎడ్వైజర్, మినిస్టరీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా

5. మిస్టర్ సంజయ్ ఉపాధ్యాయ, అడ్వకేట్, సుప్రీమ్ కోర్టు & హానరరీ మేనేజింగు ట్రస్టీ, ఎన్విరాన్‌మెంట్ లా & డవలప్ మెంటు ఫౌండేషన్, న్యూఢిల్లీ.

6. మిస్టర్ ఎం. రాచ్చేల్ పియర్లిన్, సిటిజన్ కజ్యూమర్ & సివిక్ యాక్షన్ గ్రూప్ (సి.ఎ.జి), తమిళనాడు.

7. మిస్టర్ మనీష్ ఛాంది, రీసర్చ్ అసోసియేట్, అండమాన్ & నికోబార్ ఐల్యాండ్స్ ఎన్విరాన్‌మెంటల్ టీమ్ (ఎ.ఎన్.ఇ.టి) & రీసెర్చ్ ఎఫిలియేట్, నేచర్ కన్సర్వేషన్ ఫౌండేషన్ (ఎన్.సి.ఎఫ్), కర్నాటక.